ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 25.02.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాం లోని గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడి, మౌలిక సదుపాయాల సదస్సును ప్రారంభించారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు - బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో పర్యటిస్తారు.

3. రెండు రోజుల బయో ఏషియా 2025 సదస్సు ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభం అయింది. తెలంగాణ రాష్ట్రాన్ని బయో సైన్సెస్ , బయో టెక్నాలజీ , లైఫ్ సైన్సెస్ రంగాలలో పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

4. మానవ హక్కులను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించేందుకు, కాపాడేందుకు భారతదేశం ఎల్లప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

## PM ASSAM 2.0 SUMMIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  అస్సాం లోని  గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం  2.0 పెట్టుబడి , మౌలిక సదుపాయాల సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పారిశ్రామిక పరిణామం, ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యం , అస్సాంలోని MSME రంగంపై దృష్టి సారిస్తారు. 240 మందికి పైగా సంస్థలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. అస్సాం గవర్నర్ ఎల్పి ఆచార్య, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ , ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ , కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ , సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 61 మంది దౌత్యవేత్తలు , అనేక దేశాల నుండి వ్యాపార ప్రతినిధులు , పరిశ్రమ నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారు.

## NSD

### BIHAR PRESIDENT VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు - బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో పర్యటిస్తారు. మొదటి రోజు పర్యటనలో రాష్ట్రపతి బీహార్ లోని, పాట్నా వైద్య కళాశాల, ఆసుపత్రి శతాబ్ది వార్షికోత్సవ కార్యక్రమానికి హాజర వుతారు. పాట్నాలోని బాపు సభాగర్‌లో జరిగే ఈ ఉత్సవంలో దేశ, విదేశాల నుండి ప్రతిష్టాత్మక సంస్థకు చెందిన పలువురు వైద్యులు, పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా పాట్నాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రెండవ రోజు, మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ జన్ సేవా సమితి నిర్వహించే సామూహిక వివాహ వేడుకకు హాజరవుతారు. తర్వాత గుజరాత్‌లోని కెవాడియాలో ఐక్యతా విగ్రహం వద్ద నివాళులు అర్పించి , నర్మదా హారతికి హాజరవుతారు. ఫిబ్రవరి 27న, రాష్ట్రపతి కెవాడియాలోని ఏక్తా నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించి , అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ 44వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. ఆ మరుసటి రోజు , గాంధీనగర్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. భుజ్‌లోని స్మృతివన్ భూకంప స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు. మార్చి 1న, రాష్ట్రపతి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ధోలావీరాను

సందర్శిస్తారు.
NSD

## MP GIS - AMIT SHAH

మధ్యప్రదేశ్, భోపాల్‌లో జరుగుతున్న రెండు రోజుల ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ఈరోజు ముగుస్తుంది. ముగింపు కార్యక్రమం లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా , కేంద్ర గృహనిర్మాణం , పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ , మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ లు హాజరవుతారు. ఈ సదస్సులో మొదటి రోజున 22 లక్షల 50 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి.
NSD

**BIOASIA2025:**

రెండు రోజుల బయో ఏషియా 2025 సదస్సును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని HICC లో ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి... రాష్ట్రాన్ని బయో సైన్సెస్ , బయో టెక్నాలజీ , లైఫ్ సైన్సెస్ రంగాలలో పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈ రంగాల్లో పెట్టుబడుల కోసం అన్నివిధాల సహాయ సహకారాలను అందించనున్నట్లు హామీ ఇచ్చారు. గత ఏడాది జీవ శాస్త్ర రంగంలో 150 సంస్థల నుంచి 40 కోట్ల రూపాయిల పెట్టుబడులను ఆకర్షించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పలు చర్యలను ప్రతినిధులకు వివరించారు.

**(Soundbyte- CM)**

అంతకుముందు, క్వీన్స్ లాండ్ గవర్నర్ Dr జీనెట్ యాంగ్ మాట్లాడుతూ, తెలంగాణ, క్వీన్స్ లాండ్ మధ్య జీవ శాస్త్ర రంగం లో సహకారాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఇరుపక్షాలూ చర్యలు చేపడతాయన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచ వాక్సిన్లలో 40 శాతం, జెనెరిక్ ఔషధాల్లో 20 శాతం రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ప్రపంచ నైపుణ్య కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విజన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసియా లోనే అతిపెద్ద జీవ శాస్త్ర , ఆరోగ్య సంరక్షణ సదస్సుగా పరిగణించే బయోఏషియా

సదస్సు 22వ ఎడిషన్ లో దేశ , విదేశాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు , ఫార్మా, జీవ శాస్త్ర పరిశోధనా సంస్థల ప్రతినిధులు , 80కి పైగా స్టార్టప్ ల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఫార్మా , జీవ శాస్త్ర పరిశోధనా సంస్థలు, స్టార్టప్ ల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు.

**----- MSL**

## EAM- UNHRC

మానవ హక్కులను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించేందుకు, కాపాడేందుకు భారతదేశం ఎల్లప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 58వ సమావేశంలో, దృశ్య మాధ్యమం ద్వారా డాక్టర్ జైశంకర్ ప్రసంగిస్తూ ... భారతదేశం ఇతర భావసారుప్య దేశాలతో కలిసి మానవ వనరులు, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడా నికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్ దృఢ సంకల్పంతో పని చేస్తోందన్నారు. అలాగే ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించదని, సమర్ధించలేదని స్పష్టం చేశారు. సమకాలీన ప్రపంచ వాస్తవాలను ప్రతిబింబించే బహుపాక్షిక వ్యవస్థ అవసరం ఈనాడు ఎంతో ఉందని డాక్టర్ జైశంకర్ అన్నారు.

**S/B ... JAI SHANKAR**

## NSD

## MAHA KUMBH

ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా రేపు మహా శివరాత్రి సందర్భంగా అధికారికంగా ముగుస్తుంది. ఈ సందర్భం గా విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. భక్తుల భద్రత కోసం పాలనా యంత్రాంగం పలు చర్యలు తీసుకుం ది. భక్తుల భద్రత , సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర కుమార్ మందాద్ తెలి యజేశారు. స్నాన ఘాట్‌లు , ఆలయ ప్రాంగణాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు . పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారని కూడా ఆయన తెలియజేశారు.

**NSD**

**KERALA-MASS MURDER**
కేరళ, తిరువనంతపురంలోని వెంజరమూడు లో 23 ఏళ్ల అఫ్ఫాన్ నిన్న ఐదుగురు కుటుంబ సభ్యులను హత్య చేసి పోలీసులకు లొంగిపోయాడు. దాడిలో ఐదుగురు మరణించగా , అతని తల్లి పరిస్థితి విషమంగా ఉంది . తిరువనంతపురం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

NSD

**ARMY CHIEF**
సైనిక సిబ్బంది అధిపతి - జనరల్ ఉపేంద్ర ద్వివేది ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ - జనరల్ పియర్ షిల్ తో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య రక్షణ, సైనిక సంబంధాల్లో సహకారాన్ని మరింత పెంపొందించడం , ప్రపంచ శాంతి భద్రత పట్ల పరస్పర నిబద్ధత కలిగి ఉండడం వంటి అంశాలపై చర్చించారు.

NSD

**REV. UNGA- INDIA ABSTAINS**
ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్‌పై చేసే పలు తీర్మానాలు, సవరణలకు భారతదేశం దూరంగా ఉంది. రష్యాను ఖండిస్తూ ఉక్రెయిన్ , పాశ్చాత్య దేశాలు ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి అమెరికా రష్యాతో చేతులు కలిపింది. చైనా కూడా గైర్హాజరైంది.

NSD

**VISHNU MP-I 25.02.2025**
**MORN. PREZ-THREE STATE VISIT**

President Droupadi Murmu will embark on a five-day visit to three states starting today. The President will travel to Bihar, Madhya Pradesh, and Gujarat during her visit, which will conclude on 1st of March. On the first day of her visit, the President will grace the centenary celebration of the Patna Medical College in Patna, Bihar. On the second day, the

President will attend a Mass Wedding ceremony, organised by Bageshwar Jan Seva Samiti, at Gadha, Chhatarpur, Madhya Pradesh. On the same day, she will pay her tributes at the Statue of Unity and witness the Narmada Aarti at Kevadia, Gujarat. On 27th February, the President will visit the Ekta Skill Development Centre in Kevadia and attend the 44th convocation ceremony of the National Institute of Design in Ahmedabad. The following day, she will attend the 3rd convocation of the National Forensic Sciences University in Gandhinagar. On the same day, the President will visit the Smritivan Earthquake Memorial in Bhuj. On 1st of March, the President will visit Dholavira, a UNESCO World Heritage Site.

**<><><> CB/PALLAVI/0503 HRS**

**VISHNU::DIVYA MP-I 25.02.2025**

**BIHAR PRESIDENT VISIT**

President Droupadi Murmu will attend the centenary year function of the Patna Medical College and Hospital (PMCH) at Patna today. The celebration function has been organized at Bapu Sabhagar in Patna. The President will address alumni, present students and other doctors of PMCH at 12 noon. Several doctors and alumni of this prestigious institution from India and abroad have gathered to celebrate the moment. In view of the President 's visit, elaborate security arrangements have been made in Patna.

**<><><>DHARMENDRA/PATNA/Mail/0654 Hrs.**

**SANT::ABHISHEK DP-I 25.02.2025**

**DAY PM ASSAM VISIT**

Prime Minister Narendra Modi has arrived at the venue of the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit in Guwahati. He is scheduled to inaugurate the plenary session of the Summit in a short while from now. The two-day long summit includes an inaugural ssession, seven ministerial sessions and 14 thematic sessions with a focus on industrial evolution, global trade partnerships and the vibrant MSME sector of Assam, featuring over 240 exhibitors.

**<><><> AMINUL/GUWAHATI/MAIL/1047 HRS**

**DR. S JAISHANKAR UNHRC**

External Affairs Minister Dr. S Jaishankar has said that India has always played an active role in the global promotion and protection of human

rights. Addressing the 58th Session of the United Nations Human Rights Council (UNHRC) in Geneva virtually, Dr. Jaishankar emphasized that India is firm and uncompromising in combating terrorism. He said, India will always advocate zero tolerance for terrorism and call out any effort to normalize it. Dr. Jaishankar added that multilateralism is more essential than ever but not in its current form. He said, there is a clear and urgent need for multilateral system that reflects contemporary global realities.

**[S/B - S JAISHANKAR - 22 SECS]**

**SANT DP-I 25.02.2025**

**ARMY CHIEF**

The Chief of the Army Staff, General Upendra Dwivedi has held meeting with French Army Chief General Pierre Schill during his ongoing visit to France. During the meeting General Dwivedi discussed aspects of bilateral defence cooperation, further nurturing the military bond between both Armies and enhancing mutual commitment towards global peace and security. He inspected the Guard of Honour at Les Invalides.

**AKSHIT/0949**

**VISHNU::CR DP-I 25.02.2025**

**KERALA-MASS MURDER**

In Kerala, a 23-year-old man surrendered to the Venjaramoodu police in Thiruvananthapuram, confessing to the brutal killings of five family members. The suspect, identified as Affan, is currently in police custody. He claimed to have hacked six people across three houses, including his mother. Five of the victims succumbed to the attack, while his mother remains in critical condition and is receiving treatment at a private hospital in the state capital. The brutal crime is believed to have been committed last evening. Police are investigating the claims and collecting further evidence.

**<><><> Mayusha A. M./Thiruvananthapuram/MAIL/0908 HRS**

**SANT DP-II 25.02.2025**

**REV. UNGA- INDIA ABSTAINS**

India has abstained on a series of resolutions on Ukraine and amendments at the United Nations General Assembly. The United States joined Russia to vote against the resolution which was put forward by Ukraine and Western nations condemning Russia. China also abstained. The resolution was adopted with 93 votes for it, and 18 against it, with 65 abstentions. A

Washington-sponsored resolution that did not name Russia was cleverly amended at the initiative of Western nations to call out Moscow. US abstained on the resolution it had proposed after the amendments presented by France were adopted. United States which is directly discussing with Russia a peace deal for Ukraine, views the condemnation of Moscow as interfering with its initiative.

**<><><> SANYUKTA/IANS/1037 HRS**